క్లుప్తంగా

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని బ్రహ్మంగారి గుట్ట కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు జరిగే ప్రతిష్ఠాపన మహోత్సవ వాల్‌పోస్టర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెందోట బ్రహ్మాచారి, గౌరవ అధ్యక్షుడు కంది సూర్యనారాయణ, పక్కీరు వెంకట్‌రెడ్డి, రమేష్‌నేత, ఏనుగు నరేందర్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, కట్కూరి దయాకర్‌రెడ్డి, పెందోట రాము తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడి సతీమణి మృతి



నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు గుమ్మి బక్కారెడ్డి భార్య భద్రమ్మ(90) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సభ్యత్వం అందజేత

మర్రిగూడ : రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండా శ్రీశైలం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సోమవారం మండలంలోని కొండూరు గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల యాదయ్య, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, మోకురోజు బిచ్చమ్మ, శ్రీను, శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు మృతి

మర్రిగూడ : శివన్నగూడ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు గౌరారపు యాదగిరిరెడ్డి ఆదివారం మృతిచెందడంతో ఆయన మృతదేహాన్ని సీపీఐ జాతీయ కమిటీ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఉజ్జిని రత్నాకర్‌రావు, ఉజ్జిని యాదగిరిరావు, కె.శ్రీనివాస్, ఈదుల భిక్షంరెడ్డి, బూడిద సురేష్, సంజీవ, పాండురంగారావు, బుర్ర శేఖర్, గిరి, అయితగోని వెంకటయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు సదరం క్యాంపు

మర్రిగూడ : మండలంలోని దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లు పొందడానికి ఈ నెల 19 నుంచి 24 వరకు, అదేవిధంగా 31వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించే వైద్య నిర్ధారణ పరీక్షలకు హాజరు కావాలని ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుకింగ్ చేసుకున్నవారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

మునుగోడు : టీడీపీతోనే పేద ప్రజల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని చొల్లేడు గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు టీడీపీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి మక్కెన అప్పారావు, మొగుదాల లక్ష్మీనారాయణ, బొడ్డు నర్సింగ్‌యాదవ్, మాదాసు సత్యనారాయణ, బొడ్డు రాములు, బైరుకొండ సైదులు, వంగూరి పర్వతాలు, నర్సింహ, పాడపంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల : పట్టణ కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి నర్సింహ(40) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అతడితో కలిసి చదువుకున్న చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్ 1998–99 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు విరాళాలు సేకరించి యాభై రెండు వేల ఐదు వందల రూపాయలను పిల్లల పేరున డిపాజిట్ చేసి బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జెరిపోతుల సత్యనారాయణ, జిట్ట చంద్రకాంత్, మాస నరేష్, పోలాస కన్నయ్యాచారి, అబ్దుల్ కాసీం, గుంజ నర్సింహ, ఏర్పుల సైదులు, చిర్రబోయిన నర్సింహ, శంకర్ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ఏఎమ్మార్పీ కాల్వలు !





నల్లగొండ మండల పరిధిలో కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండిపోయిన ఏఎమ్మార్పీ కాల్వలు

- మైనర్ కాల్వలను కమ్మేసిన కంపచెట్లు
- దిగువకు సాఫీగా చేరని నీరు
- సాగునీరు అందక రైతుల ఇక్కట్లు

నల్లగొండ రూరల్ : ఏఎమ్మార్పీ మైనర్ కాల్వలు కంపచెట్లతో నిండిపోవడంతో దిగువన ఉన్న రైతుల భూములకు నీరు అందడంలేదు. మెయిన్ డిస్ట్రిబ్యూటరీతోపాటు మైనర్ కాల్వలు కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండిపోవడంతో నీరు దిగువకు వెళ్లక కాల్వ అంచులు(దరి) కోతకు గురవుతున్నాయి. నీరు అవసరం ఉన్న రైతులు కాల్వలకు మధ్యలో గాతులు పెట్టి పంట పొలాలకు మళ్లిస్తున్నారు. నల్లగొండ మండలంలోని డీ37, డీ 40 మెయిన్ కాల్వలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. చెరువులకు సక్రమంగా నీరు చేరడంలేదు. కొన్నిచోట్ల నీరు వృథాగా పోతోంది.

మైనర్లు అస్తవ్యస్తం..

డీ 37లో డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 28 మైనర్ కాల్వలు ఉండగా.. అన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. కాల్వ మధ్యలో ఉన్న డ్రాపులు ధ్వంసమై నీరు సక్రమంగా పారడంలేదు. మైనర్ కాల్వల్లో 34 డ్రాపులు ఉన్నాయి. 27 కి.మీ దూరం ఉన్న డీ 37 మెయిన్ డిస్ట్రిబ్యూటరీ ద్వారా 47 వేల ఎకరాలకు సాగునీరు అందేవిధంగా డిజైన్ చేశారు. వీటిలో 28 మైనర్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. చాలాచోట్ల రైతులు మైనర్ కాల్వలను తవ్వి ఆక్రమించుకోవడంతో దిగువన ఉన్న రైతులకు నీరు చేరడంలేదు. సమీప రైతులు వ్యవసాయ భూముల్లో తొలగించిన తాటి చెట్లు, బండరాళ్లను కాల్వలో పడేస్తున్నారు. పట్టణ సమీపంలో ఉన్న కొత్తపల్లి, సాగర్ రోడ్డు, మేళ్లదుప్పలపల్లి రోడ్డు, అన్నారం గ్రామ సమీపంలో చికెన్, మటన్ వ్యర్థాలు, ఖాళీ నీళ్ల బాటిళ్లు, ఇతర వ్యర్థాలను కాల్వ నీటిలో వేస్తున్నారు. డీ 40 చందనపల్లి వద్ద నుంచి తిప్పర్తి మండలం వెళ్లే మెయిన్ డిస్ట్రిబ్యూటరీ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి పోయింది. కాల్వ కోతకు గురైంది.

పూర్తిస్థాయిలో దిగువకు చేరని నీరు..

డీ 37 కాల్వ ద్వారా 27 కిమీ దూరం నీరు వెళ్లాల్సి ఉండగా నల్లగొండ మండలంలోని ముశంపల్లి గ్రామ శివారు వరకు మాత్రమే నీరు కాల్వలో పారుతోంది. 15 కిమీ వరకు మాత్రమే మెయిన్ కాల్వలో నీరు పారుతుండడంతో దిగువన ఉన్న రైతులు సాగు నీటికోసం ఇబ్బంది పడుతున్నారు. దీంతో వరి, ఇతర కూరగాయల సాగు చేస్తున్న రైతులకు నీటి సమస్య ఏర్పడుతోంది.

కాల్వల మరమ్మతులు చేయాలి



మైనర్ కాల్వలు కంపచెట్లతో నిండిపోవడంతో మా గ్రామ చెరువులోకి నీరు చేరడం లేదు. కాల్వలు అస్తవ్యస్తంగా ఉండడంతో నీళ్ల చివరి దాకా రావడంలేదు. కాల్వ ముందు ఉన్న రైతుల భూములకే నీరు అందుతోంది. ఉపాధి హామీ పథకంలోనైనా కాల్వలో ఉన్న చెత్తను తొలగించి రైతులకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి.

– వెంకన్నయాదవ్, రసుల్‌పురం సర్పంచ్

నీటిని వృథా చేయొద్దు



రైతులు సాగునీటిని వృథా చేయవద్దు. దిగువన ఉన్న రైతులకు నీరు వెళ్లేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం. రైతులు భూముల్లో ఉన్న తాటి చెట్లను, రాళ్లను తొలగించి కాల్వలో వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. కొన్నిచోట్ల డ్రాపులు కూలిపోయాయి. కొత్తగా డ్రాపులు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాం.

– మనోహర్‌రెడ్డి, ఏఎమ్మార్పీ డీఈ

కంటిపరీక్షలు చేయించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

నల్లగొండ టూటౌన్ : పట్టణ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమణాచారి అన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఆశ వర్కర్లు, ఆర్పీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న సీఎం కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమం ప్రారంభిస్తున్నారని, 19న మున్సిపాలిటీల్లో ప్రారంభం అవుతున్నందున ప్రతిఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం 100 రోజులు ప్రతిరోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. పట్టణంలోని 48 వార్డుల్లో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి వార్డు ఆఫీసర్లు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాములు, డీఈ అశోక్, ఏసీపీ ప్రసాద్, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు



చెట్లను తొలగిస్తున్న సిబ్బంది



రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించబడిన దుకాణాలు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో రూ.26 కోట్ల వ్యయంతో ప్రధాన రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు రెండు మాసాలుగా కొనసాగుతున్నాయి. విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా పద్మానగర్ జంక్షన్ నుంచి ఇనుపాముల జంక్షన్ వరకు ఉన్న పెద్దపెద్ద చెట్లను తొలగిస్తున్నారు. చెట్ల తొలగింపు పూర్తయితే పైప్‌లైన్, డ్రెయినేజీ పనులు ప్రారంభ కానున్నాయి. ఇప్పటికే పట్టణం లో మెయిన్ రోడ్డు వెంట మార్కింగ్ ఇచ్చినంతవరకు దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారు. రోడ్డు వెంట ఉన్న చెట్లను తొలగిస్తుండంతో విస్తరణ పనులు ముమ్మరంగా సాగే అవకాశం ఉంది. ఇప్పటికే పట్టణంలో చాలా చోట్ల రోడ్డు విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయి. విస్తరణ పనులు పూర్తయితే ట్రాఫిక్ కష్టాలు తీరినట్టే.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు



తిరువీధి సేవలో పాల్గొన్న భక్తులు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వీటీ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రీదేవి భూదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణ వేదికపై అధిష్ఠింపజేశారు. అనంతరం వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణం నిర్వహించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పవన్ శర్మ, సాయి శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీగోదా రంగనాథుల తిరువీధి సేవ

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పానగల్లు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం శ్రీ గోదాదేవి రంగనాథస్వాముల తిరువీధి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన స్వామి అమ్మవార్లను పల్లకీలో ఊరేగించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు పవళింపు సేవ నిర్వహించారు. సోమవారం వడి బియ్యం వండి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వంగీపురం వంశీకృష్ణమాచార్యులు, కందాల శ్రీనివాసచార్యులు, కందాల శ్రవణ్‌కుమార్, చైర్మన్ కొడదల గిరి, పిల్లి రామరాజుయాదవ్, వార్డు కౌన్సిలర్ బుర్రి రజితయాదగిరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న పిల్లి రామరాజు

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని రామచంద్రాపురంలో దొండ సాయి అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ సోమవారం బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ల అండమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె అంత్యక్రియల నిమిత్తం కుమారుడు సైదిరెడ్డికి రూ.10 వేలు అందజేశారు. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, మోహన్‌రెడ్డి, రమేష్, పరమేష్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు



కట్టంగూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



కట్టంగూర్‌లో భిక్షాటన చేస్తున్న హరిదాసు



చిట్యాల: బహుమతులు అందజేస్తున్న సర్పంచ్



శాలిగౌరారం : బహుమతులు అందజేస్తున్న సీఐ



కట్టంగూర్ : బహుమతులు అందజేస్తున్న సేవాసమితి సభ్యులు



మర్రిగూడ : బహుమతి అందిస్తున్న నాయకులు

నకిరేకల్ : సంక్రాంతి పండుగను పట్టణ ప్రజలు ఆది, సోమవారాల్లో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ఎదుట వివిధ రకాల రంగులతో ముగ్గులు వేశారు. పట్టంలోని శ్రీ ఐశ్వర్యసాయి, శ్రీవేంకటేశ్వర స్వామి, శివాలయం, కనకదుర్గ, గీతా మందిరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

శాలిగౌరారం : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని శాలిగౌరారం సీఐ రాఘవరావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలిగౌరారంలో మండల స్థాయి ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎస్‌ఎల్‌ఎన్ స్వామి షాపింగ్ మాల్, ఆగ్రో రైతు సేవా సహకార కేంద్రం సమకూర్చిన బహుమతులను సోమవారం ఆయన అందజేసి మాట్లాడారు. సర్పంచ్ బట్ట హరితవీరబాబు, ఎంపీటీసీ జోగు సైదమ్మశ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, ఉప సర్పంచ్ సురేష్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దునుక వెంకన్న, కోశాధికారి మారోజు వెంకటాచారి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలవ్యాప్తంగా ఆదివారం, సోమవారాల్లో సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు తమ ఇంటి ముంగిట్లో రంగురంగుల ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలను ఉంచారు. పిల్లలు, యువతీయువకులు పతంగులను ఎగురవేశారు.

శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో..

కట్టంగూర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలకేంద్రంలో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానంలో నిలిచిన పాడిచేటి రాజేశ్వరికి రూ.5016, ద్వితీయ స్థానంలో నిలిచిన ఆకుల పవిత్ర, మాచర్ల లతకు రూ.2016 చొప్పున నగదుతోపాటు బహుమతులను సేవా సమితి అధ్యక్షులు మూడుదుండ్ల మూడుదుడ్ల ఆంజనేయులుకళావతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పోలగోని నర్సింహ, నర్సింగు సంతోష్, పాలకూరి వెంకన్న పాల్గొన్నారు.

రాంరెడ్డిపల్లిలో ముగ్గుల పోటీలు

మర్రిగూడ : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం మహిళలకు బీజేపీ మండల నాయకుడు పగిళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి కొండ గీత, ద్వితీయ బహుమతి ఐతగోని పుష్ప, తృతీయ బహుమతి వడ్డె కావ్యలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు వెంకటేష్ బహుమతులు అందజేశారు. ఉప సర్పంచ్ కొండా మహేందర్, పగిళ్ల రమేష్, ఐతగోని ఉపేందర్, నక్క కిరణ్, మాదగోని మధు, సల్వోజు వెంకటాచారి, సిరిపంగి గణేశ్, యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సంక్రాంతి వేడుకలను ఆ గ్రామ సర్పంచ్ బోయపల్లి వాణిశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు సోమవారం సర్పంచ్ బహుమతులు అందజేశారు. ఎంపీటీసీ ఉప్పరబోయిన అంజమ్మస్వామి, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, హెచ్చు స్వామి తదితరులు పాల్గొన్నారు.

శివనేనిగూడెంలో..

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం(ఒకటో వార్డు)లో శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు ఆదివారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్ బహుమతులు అందజేశారు. గాదె లింగస్వామి, చిలుముల బాల్‌రెడ్డి, రుద్రవరం పద్మ యాదయ్య, కన్నెబోయిన శ్రీశైలం, ఎడ్ల మహాలింగం, రెముడాల ఉపేందర్, గుండాల నరేష్‌గౌడ్, రెముడాల శ్రీశైలం పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ పరీక్షలకు సన్నద్ధం

- ఈ నెల 18 నుంచి గ్రామాల్లో కంటిశిబిరాలు
- అవసరమైన వారికి అద్దాలు అందజేత



చిట్యాల : గ్రామాల్లో కంటి వెలుగు రెండో విడత పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కళ్లకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటి అద్దాలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు షెడ్యూల్ తయారుచేశారు. ఈ మేరకు ప్రభుత్వం పలువురు కంటివైద్యులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించింది. ఈ నెల 18వ తేదీ నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుంది. మండలంలోని చిట్యాల, వెలిమినేడు గ్రామాల్లోని ప్రైమరీ హెల్త్ సెంటర్ల ద్వారా గ్రామాల్లో కంటి పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించారు.

చిట్యాల హెల్త్ సెంటర్ పరిధిలో..

చిట్యాల హెల్త్ సెంటర్ పరిధిలో చిట్యాల రెండో వార్డులోని వెంకటేశ్వర కాలనీ ప్రజలకు ఈ నెల 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయంలో, మూడో వార్డులోని పెద్దబావిగూడెం కాలనీ ప్రజలకు 24 నుంచి 30 వరకు మున్సిపల్ కార్యాలయంలో, ఎనిమిదో వార్డులోని సంజీవయ్య నగర్ ప్రజలకు 31 నుంచి ఫిబ్రవరి 6 వరకు, తొమ్మిదో వార్డులోని ముత్యాలమ్మగూడెం ప్రజలకు ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు హోమియోపతి ఆస్పత్రిలో, పదో వార్డులోని ముత్యాలమ్మగూడెం ప్రజలకు 10 నుంచి 14 వరకు హోమియోపతి ఆస్పత్రిలో, అంబేద్కర్‌నగర్ ప్రజలకు 15 నుంచి 17 వరకు హోమియోపతి ఆస్పత్రిలో, పన్నెండో వార్డులోని శివాజీ నగర్ ప్రజలకు 20 నుంచి 22 వరకు హోమియోపతి ఆస్పత్రిలో, నాలుగో వార్డులోని శాంతినగర్ ప్రజలకు 23 నుంచి 28 వరకు రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో, ఐదో వార్డులోని సంతోష్‌నగర్ ప్రజలకు మార్చి 1వ తేదీ నుంచి 6 వరకు రిటైర్డ్ ఎంప్లాయ్స్ భవన్‌లో, ఆరో వార్డులోని వెంకటాపురం ప్రజలకు 8 నుంచి 13 వరకు రిటైర్డ్ ఎంప్లాయ్స్ భవన్‌లో, ఏడో వార్డులోని ఇందిరానగర్ ప్రజలకు 14 నుంచి 20 వరకు రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో, ఒకటో వార్డులోని శివనేనిగూడెం ప్రజలకు 31వ తేదీ నుంచి ఏప్రిల్ 6 వరకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మండలంలోని వనిపాకల గ్రామస్తులకు మార్చి 21వ తేదీ నుంచి 29 వరకు ఆ గ్రామంలోని జీపీ కార్యాలయంలో, ఉరుమడ్లలో ఏప్రిల్ 10 నుంచి 24 వరకు, ఎలికట్టెలో 25 నుంచి మే 2 వరకు, వట్టిమర్తిలో 3 నుంచి 10 వరకు, నేరడలో 11 నుంచి 25 వరకు, తాళ్లవెల్లెంలలో 26 నుంచి జూన్ 6 వరకు, వెంబాయిలో 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కంటి వైద్య పరీక్షలను చిట్యాల హెల్త్ సెంటర్ వైద్యాధికారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

వెలిమినేడు హెల్త్ సెంటర్ షెడ్యూల్ ఇలా..

వెలిమినేడు హెల్త్ సెంటర్‌లోని వెలిమినేడు గ్రామంలో ఈ నెల 18వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు, బొంగోనిచెర్వులో 16 నుంచి 20 వరకు, పెద్దకాపర్తిలో 21 నుంచి మార్చి 3 వరకు, ఆరేగూడెంలో 10 నుంచి 20 వరకు, పిట్టంపల్లిలో 21 నుంచి 29 వరకు, గుండ్రాంపల్లిలో 31 నుంచి ఏప్రిల్ 20వరకు, ఏపూరులో 21 నుంచి 28 వరకు, సుంకెనెపల్లిలో మే 1 నుంచి 5 వరకు, చిన్నకాపర్తిలో 8 నుంచి 19 వరకు, మొర్సుగూడెంలో 22 నుంచి 23 వరకు, బోయగుబ్బలో 24 నుంచి 26 వరకు, మొగిలిదొరిలో 29 నుంచి 31 వరకు, పేరేపల్లిలో జూన్ 1 నుంచి 8వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో వెలిమినేడు హెల్త్ సెంటర్ వైద్యాధికారి నర్సింహ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారు.

అవసరమైనవారికి కంటి అద్దాలు అందజేస్తాం



ఈ నెల 18వ తేదీ నుంచి షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో కంటి వెలుగు ద్వారా పరీక్షలు నిర్వహిస్తాం. అవసరమైనవారికి రీడింగ్ అద్దాలు ఇస్తారు. దూరం, దగ్గర చూపు లోపం ఉన్నవారికి పరీక్షల అనంతరం పది నుంచి పదిహేను రోజుల్లో కంటి అద్దాలను ఉచితంగా అందజేస్తాం.

– డాక్టర్. జి.కిరణ్‌కుమార్, చిట్యాల పీహెచ్‌సీ

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



తిప్పర్తి మండల కేంద్రంలో విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న పిల్లి రామరాజుయాదవ్

రామగిరి(నల్లగొండ) : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో ఆర్‌కేఎస్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఫ్రెండ్స్ యూత్ తిప్పర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతి రూ. 25,555, రెండో బహుమతి రూ.12,222, మూడో బహుమతి రూ. 7,777, నాలుగో బహుమతి రూ. 4,444 వేలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు శ్రీనివాస్, మహేష్, సాగర్, మధు, వడ్డేపల్లి మురళి, సోమయ్య, ప్రవీణ్, శంకర్, బద్దం జానయ్య, చింతల సైదులు, ఆవుల జానయ్య, కడారి సైదులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మర్రిగూడ : యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక సర్పంచ్ నల్లా యాదయ్య, సింగిల్‌విండో చైర్మన్ యాదయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పిట్టల శ్రీను, పందుల రాములు, పగిళ్ల యాదయ్య, బిచ్చనాయక్, సక్కుబాయి, వెంకటయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి నిలిచిపోయిన రాకపోకలు

చిట్యాల : పట్టణ శివారులోని శ్రీ బాలనర్సింహస్వామి ఆలయానికి వెళ్లకుండా దారికి అడ్డంగా గోతులు తవ్వడంతో ఐదురోజులుగా ఆలయానికి రాకపోకలు నిలిచిపోయాయి. ఆలయానికి వెళ్లే దారి విషయపై ఇటీవల వివాదం నెలకొంది. దీంతో ఆలయానికి వెళ్లే దారికి ఇరువైపుల గల రైతులు రోడ్డు మధ్యలో జేసీబీలతో గోతులు తవ్వారు. ఐదురోజులుగా ఆలయానికి రాకపోకలు నిలిచిపోయి భక్తులు ఇబ్బందులు పడుతున్నా దేవాదాయ శాఖ అధికారులు గానీ, ఆలయ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులుగానీ పట్టించుకోవడం లేదు. ఆలయానికి వెళ్లే రోడ్డుకు అడ్డంకులు తొలగించి, మరమ్మతులు చేయించాలని, ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని భక్తులు కోరుతున్నారు.



ఆలయానికి వెళ్లే దారికి అడ్డంగా తవ్విన గోతులు